పెద్దపల్లి కథలు

– రాపు కృష్ణారెడ్డి

కాపోడూ[1], కూలోడూ

సెనిక్కాయ వామి సాట్ల యాన్నో కుక్క కొరుకుతా వుండేది యినపడింది ఎంకరెడ్డికి. లేసి, సేతిలైటు యేసి మూసి... "శేయ్, నీయమ్మ! వచ్చిపోతానే ఆ కాయల్దిని" అంటూ అదిలిచ్చినాడు. యాటా కల్లాల్లోకి సెనిక్కాయ వాములోచ్చేతలికల్లా కుక్క తీసుకొని వుంటాయి. పిల్లల్నెవకా లేసుకోని తల్లి కుక్క వొచ్చి కాయ కొరికితే, తల్లిమ్మూసి పిల్లలూ వేర్సుకొంటాయి. పుట్నాక రోన్నాళ్ళు బుజ్జిముండలా లుండే కుక్కపిల్లలు సెనిక్కాయల్దిని, కక్కుకుంటా వాయిగొట్టే వచ్చి పోతాయి. కుక్క అయిదారు పిల్లల్ను యీసుకుంటే అందులో ఒకటి రెండు బతికి పెద్దయైతే గొప్ప. అందుకే 'కుక్క బతుకు' అనేద్ని అనుకొన్నాడు ఎంకరెడ్డి.

కుక్కపోయిందా, లేదా? అని మల్లా సేతి లైటు ఏసి మూసినాడు. కల్లం ఎలువునా కంకుల వడుగుండాది. 'రేపు వడుగు మారిపిన్చాల, పైతట్టు బాగనే ఎండింది' అనుకొంటూ గుడిసెలోకొచ్చినాడు. గుడిసెకు ఒక మూల్న సొప్ప జారిపోయి, అన్నుంచీ వలిగాలి దూర్తా వుంది. వల్ల దుప్పటి ఏండా కప్పుకోని, కుక్కిమంచంలో

కాపోడూ[1], కూలోడూ

కాళ్ళు ముడ్సుకోని వండుకొన్నాడు. యాప సెట్టు మీద గద్ద అర్పడం యిని, మంచం కింద గంపలో వున్న కోడి పెట్ట 'కుర్, కుర్' అని కోడి పిల్లల్ను ఎచ్చరిచ్చింది.

ఊళ్ళో మాట ముసిగినా, మాది గిండ్లల్లో పిల్లోల్లెవురో తప్పెట్లు వాంచుతావుండారు. అది రొండో అడుగా, మూడో అడుగా వాళ్ళు వాంచేది? అని రోంతసేపు యిన్నాడు ఎంకరెడ్డి. అదీ గాదు, యిదీ గాదు, రొండిట్నీ కలువుతాండారు. ఆ మొయిన పరు గెత్తాపోయి "తప్పు వాంచుతావుండ్రా రా పిల్ల నా కొడుకుల్లారా! మీరు మాదిగోళ్ళ పిల్లోళ్ళేనా, కాదా?" అని తిట్టాల్నిపిచ్చింది. తప్పెట వాంచుతే ఎంత దూరాన యినపన్నా ఎంకరెడ్డికి ఏదో వుశారొస్తాది. సిందు వాదనయితే 'జెగ్గవక, జెగ్గవక' అని ఎగర బుద్దయితాది యిప్పటికీ. వొయినప్పుడు... వొయినప్పుడేంలే, అరవై దాట్నాక కూడా తప్పెట్లు వాగుతాండే తప్పుడు, తనుపై మీది వొల్లె ఎగరేస్తా ఎన్నిమాట్లు 'జెగ్గవక' లొక్క లేదు?

"ఒరే, ఎంకరెడ్డి సిందు లొక్కుతావుండ్రా" అని అందరూ నిలబడుకోని సూసేవాళ్ళు. యిప్పుడు గూడా ముసిలోడయినందువల్ల మానుకోలా. మొట్ట మొదుట తను సిందు లొక్కుతావుంటే ఊళ్ళో వాళ్ళంతా మాట్లాడకుండా అబ్బురంగా సూసేవాళ్ళు. అవతల తను వడ్రాయంలో కొచ్చే తప్పటికల్లా, అదా మొగా నిలబడి సూసేవాళ్ళు గానీ, ఎగతాలి సేస్తా నగుతా సూసేవాళ్ళు. అప్పటికే సిందు లొక్కడం ఏందితీ సీద్రెం... అనుకొంటూ వున్నొట్టు ఆగుపిచ్చేది. మల్లరోన్నేండ్లకు తన కొడుకు నారపురెడ్డి, కోడలు నారాయిణమ్మా అర్పబట్టిరి. మాదిగోళ్ళు తప్పెట వాంచుతే, కాపోనివై సిగ్గుల్యాకుండా ఎగిర్తానా అని యీళ్ళు ఎగరబట్టిరి. 'యింగ యాల్లే వాళ్ళతో తిట్లు తినడం' అని అప్పట్నించీ సారిచ్చె.

వాంచేవాడు మాదిగోడయితేనేం యెవుడయితేనేం, తప్పెట వాదన ఒక యిద్దె. అప్పలుకది అల్లాటప్పా యిద్దా? గూని గంగడు తప్పెట వాంచుతే యిన్నోడెవుడన్నా అది యిద్దె కాదంటాడా? అంటే, వాన్ని మనినవాల్నా? వాడు సిందు వాంచుతే, వూగిపోవాల్సిందే ఎట్టాటోడయినా! ఒక్క వలక[2] మీద నాలుగు వలకల

వాదన యినిపిచ్చేవాడు. అట్టనే నాలుగు వలకల్ను ఒక్క వలక వాంచినట్టే వాంచేవాడు. గుంపులో వాంచినా వాని సేయీ, వాని తప్పెటా అప్పుడే తెల్సిపోతానే వుండేది. తప్పెట మెడకాయకు తగిలిచ్చుకోని, ఎడం సేతి ఏళ్ళతో నన్నపుల్ల పట్టుకోని, 'వకవక' అని కొట్టబడ్తే గుండె జల్లుమనేది, లోపల వెత్తర పొంగేది. వానికి దండం బెట్టబుద్దయ్యేది.

గాన్తోపాటు ఇంట్లో ఆడోళ్ళతో పిల్లోళ్ళతో కల్సి ఏట్నుంచీ కడవల్తో నీళ్ళు మోసేవాడు. రొచ్చుగారే స్నాడను పొరల్తో సెక్కి దిబ్బలో మంచీ కూలోళ్ళు యిసిరేస్తా వుంటే, అందుకోని బండ్లో పోసుకునేవాడు.

యిట్టా యీ పని ఆ పని గాదు, ఏ పని జేసినా కాపోడు కూలోడు అనే తేడా వుండేది గాదు. సేనికాడికి సంగటి తెస్తే కాపోడూ అదే తినేవాడు, కూలోడూ అదే తినేవాడు. కాపోడు గడ్డన కూకునేవాడూ, కూలోడు కట్టం సేసేవాడూ అనే దుండేది కాదు. యిప్పుడట్టా యాడుంది? తన కొడుకూ, మనవని సంగతి జూసినా కాపోనికీ, కూలోనికీ మద్దెన సమందమెట్టా వుందో తెల్సుతాది. కొడుకు నారపురెడ్డి తెల్ల బట్టలేసుకోని, రోంత ఎండయితే సెత్రీ పట్టుకోని, ల్యాకపోతే గెట్టు మీదుండే సెట్టు కింద కూకోని సేలో పనిజేస్తా వుండే కూలోళ్ళను సూస్తావుంటాడు. కూలోళ్ళు పని ఎగ్గొట్టారని కాయిలి కాస్తవున్నట్టే వుంటాదిగానీ, కాపోడు సేలో పని సేస్తావున్నట్టుండదు. కాపోడు కాయిలి యెప్పుడు గాస్తాడో, కూలోడు పని తప్పిచ్చుకోడానికప్పుడే సూస్తాడు. అప్పుడీ రొండూ వుండేటియిగావు. పనికత యిట్టుంటాదా, యింగ సేనికాడికి యింటి కాన్నుంచీ బువ్వొస్తాది. కూలోళ్ళకు సంగటి, కాపోనికి పతేకంగా. వరి కూడు! వీడన కూచ్చున్నోడు వరి బువ్వ తింటా వుంటే, ఎండలో పన్జేసినోడు సంగటి తింటా వుంటాడు.

అందుకే యిప్పుడు కూలోడు కూలోడే, సేనోడు

ఊళ్ళో ఎవురయినా పెండ్లి జేసుకుంటే తప్పెట్లు ల్యాకుండా జరిగేది కాదు. ఎన్ని తప్పెట్లు వాగితే అంత గొప్ప. ఇప్పుడయి మొరటు. పిల్మా పాటల పెట్టె పెట్టుకోని పెండ్లి జేసుకొంటావుండారు. అదేగాదు... అప్పుడు నవ్వోళ్ళయినా పెండ్లి జేసుకుంటే, వున్నోకాడికి పని పాటలోళ్ళమ పిల్చి పరవాన్నం, బువ్వా పెట్టేవాళ్ళు. యిప్పుడట్ట పెట్టేవాళ్ళేలేరు. పనుల్జేసేవాళ్ళతో పనుల్జే యిచ్చుకోడమేగాక, వాళ్ళకు తెల్సిన యిద్దెను గౌరవిచ్చడమూ, సుబకారియాలు జరిగితే కలువుకోడమూ వుండేది.

ఒక్క పెండ్లిండ్లు జరిగే తప్పుడనేకాదు. పన్జేసే వానికీ... వాడు సేద్యగాడయినా కూలోడయిన్నా, వానికీ కాపోనికీ మంచి సమందముండేది. సమందమంటే సేద్యగానికి సేలో బాగమిచ్చినాడా, కూలోనికి పాతర తీసి వూరికినే గింజలు కొల్సినాడా అంటే కాదనుకో. కట్టంజేసేతప్పుడు యీడు కాపోడు, యీడు సేద్యగాడు, యిదో యీడు కూలోడు అంట తేడాలుండేయి గావు. సేద్యగాన్తో పాటు తమా కాడికి పోతానే వుండేవాడు. బండికి మేతేసినారంటే, సేద్యగాడు బండి మీదుంటే తాను కింద్దా, సేద్యగాడు కిందుంటే తాను బండి మీదా వుండేవాడు. కూలోన్తోపాటు కొడవల్తీసుకొని మునం పట్టేవాడు. మొళ్ళురానీ మోడంరానీ, ఎండగాయనీ ఎరగాలిరానీ, సేద్యానికి పోయొచ్చి యేయాలైనా సేద్య సేనోడే అనుకుంటూ వుండాడు కూలోడు. రోంత కూలి పెరిగినా గానీ యీయేరుబందం పోదు. అప్పుడు కూలోడే బాగుపన్నాడని కాపోడు ఏడుస్తాడు. యిప్పుడట్టనే వుంది గదా! అయితే, ఎప్పటికీ కూలోడు కూలోడుగానే, సేనోడు సేనోడుగానే వుండాల్నా? అట్టాటి ఆలోశన కూలోనికి రాకుండా వుండాల్ననేనా అప్పుడు కాపోడు అట్ట కట్టం సేసింది? ఎంకరెడ్డి యింగ పందుకోల్యాక మెల్లంగ లేసి కూచ్చోని తలాపు నుండే బీడీ అగ్గిపెట్టె తీసి ముట్టిచ్చుకున్నాడు.

సేనోడూ, కూలోడూ ఎట్ట ఒకటయితారో తనకు తెల్దుగానీ, అప్పుడు కాపోనికి అట్టాటి ఆలోశనేం లేదు. కాపోళ్ళందరూ తెలివైనోళ్ళా, కూలోళ్ళందరూ ఎర్రోళ్ళా? అట్టనుకున్నా యిప్పటి కాపోనికి అప్పటి కన్నా తెలి వుండాల గదా! యిద్దరూ ఒకే కట్టం సేసేదాన యిప్పటికన్నా యిద్దరి మద్దెనా మంచి సమందాలుండేటియి.

యిప్పుడు యీడు యీడే, వాడు వాడే అయిపోయిరి. 'ఇదియాడి దాకా పోతాదో తెల్దు...' అనుకొని, బీడీ పారేసి మల్లా పందుకొన్నాడు ఎంకరెడ్డి. అప్పటికి, మాదిగిండ్లల్లో పలకలు వాగేది ఆగిపాయె. ◆

1. రైతు. 2. తప్పెట.